# ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి






- మలిదశ ఉద్యమంగా భిక్కనూరు గడ్డ
- భిక్కనూరులో తీవ్ర వాతావరణ కాలుష్యం
- మండలంలో కలుషితం అవుతున్న గాలి
- పెరుగుతున్న వాతావరణ కాలుష్యం
- రానున్న కాలంలో ఢిల్లీని తలపించేలా కాలుష్యం
- ప్లాస్టిక్ ని నిషేధించిన ప్రభుత్వాలు ఫార్మా కంపెనీలను నిషేధించలేవా?
- ఫార్మా కంపెనీల అనుమతుల వెనుక ఎవరు..?
- ఫార్మా కంపెనీల అనుమతుల ఎందుకో..?
- రైస్ మిల్లుల నుండి వచ్చే కాలుష్యం సరిపోదా..?



# ప్రాణాలతో.. చెలగాటమా..!

## ఈ ఫార్మా కంపెనీలు మాకొద్దు..?

భిక్కనూరు, జనవరి 14( ప్రజా జ్యోతి )

భిక్కనూర్ మండలం మరో ఫార్మా కంపెనీతో కాలుష్యం కోరోలలో చిక్కుకుంటున్నా వైనం, పట్టించుకోని యంత్రాంగం , ఇంతకీ ఫార్మా కంపెనీ యాజమాన్యంపై పొల్యూషన్ బోర్డ్ తీసుకున్న చర్యలు శూన్యమైన, అదే అయితే ఇలాంటి చర్యలు తీసుకున్నారు. పనులు మాత్రం సజావుగానే జరుగుతున్నాయి వీటిని ఆపే హక్కు రాష్ట్ర పొల్యూషన్ బోర్డు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. ఢిల్లీ నుంచి గల్లి వరకు అంతా కల్తీయేనా

- మిగతా 2లో..



జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబరాన్నంటిన భోగి,

# సంక్రాంతి సంబరాలు

- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ఆధ్వర్యంలో 'కైట్ ఫ్లయింగ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహణ
- భోగి మంటలు, రంగురంగుల పతంగుల సందడితో ఉత్సాహంగా గడిపిన పోలీస్ కుటుంబాలు

2లో



ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధే

# కాంగ్రెస్ ధ్యేయం

-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ

- కామారెడ్డిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



2లో

# యువ సర్పంచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు





**రాజంపేట జనవరి 14 (ప్రజా జ్యోతి)**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రాజంపేట మండల కేంద్రంలో యువ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, ఉపసర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సంక్రాంతి సెలబ్రేషన్స్ వాలీబాల్ పోటీలు--2026" బుధవారం గ్రామంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో మొత్తం 10 వాలీబాల్ జట్లు పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచేలా "మద్యం వద్దు--మైదానం ముద్దు", "గంజాయి వద్దు--గ్రౌండే మనకు హద్దు" అనే నినాదాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్రీడలు గ్రామీణ యువతలో క్రమశిక్షణ, ఐక్యత, సేవాభావం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని సర్పంచ్ శ్రీకాంత్ పేర్కొన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనుల్లో స్వయంగా పాల్గొంటూ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు క్రీడా రంగంలో యువతను ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్న యువ సర్పంచ్ శ్రీకాంత్ నాయకత్వాన్ని గ్రామ యువత ప్రత్యేకంగా ప్రశంసించింది. యువత సంక్షేమానికి క్రీడలే బలమైన మార్గమని పేర్కొంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, ఉపసర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ కలిసి వాలీబాల్ పోటీలను ఘనంగా ప్రారంభించారు. గ్రామాభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న యువజన సంఘం సభ్యులను గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, క్రీడాకారులు పాల్గొని సర్పంచ్ శ్రీకాంత్‌కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు వ్యక్తం చేశారు.

# సంక్రాంతి సందర్భంగా పిల్లలతో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి







**బాన్సువాడ ఆర్ సి జనవరి 14 (ప్రజా జ్యోతి)**
సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా బాన్సువాడ పట్టణంలోని వీక్లీ మార్కెట్ గ్రౌండ్ లో కైట్ ఫెస్టివల్ పతంగుల పండుగ లో పాల్గొని పట్టణ వాసులు, చిన్నారులతో కలిసి కైట్ (పతంగి) ను ఎగురవేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు అనంతరం బాన్సువాడ నుండి పండరి పూర్ కు పాదయాత్ర గా వెళ్ళుతున్న భక్తుల బృందానికి బుధవారం పట్టణంలోని పాత బాన్సువాడ హనుమాన్ మందిర్ వద్ద జెండా ఊపి ప్రారంభించిన పోచారం , బాలరాజు ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, చిన్నారులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణ కోసం నడుం బిగించిన గ్రామస్తులు

**సదాశివనగర్ జనవరి 14 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో దేవాలయ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని యువత మరియు గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ కమిటీని అధికారికంగా ఏర్పాటు చేశారు. గ్రామంలోని దేవాలయాల అభివృది, పూజా కార్యక్రమాల సక్రమ నిర్వహణ, వార్షిక ఉత్సవాల నిర్వహణకు ఈ కమిటీ పనిచేయనుంది.

కమిటీ ప్రధాన లక్ష్యాలు --

దేవాలయాల అభివృద్ధి మరియు సంరక్షణ
ఉత్సవాలు, జాతరలు శాంతి భద్రతలతో నిర్వహణ
భక్తులకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటు
యువత, గ్రామస్థుల సహకారంతో సేవా కార్యక్రమాల చేపట్టడం



ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, భక్తులు కమిటీ సభ్యులకు అభినందనలు తెలుపుతూ, గ్రామంలోని ఆధ్యాత్మిక కార్యకలాపాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# చేపల వేటకు వెళ్లి నీటమునిగి వ్యక్తి మృతి



**నాగిరెడ్డిపేట్,జనవరి14(ప్రజాజ్యోతి):**
చేపల వేటకు వెళ్లి నీటమునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోనే బొల్లారం గ్రామానికి చెందిన సాయిలు తన కుటుంబంతోకలిసి హైదరాబాద్ లో జీవనం కొనసాగించేవాడని,గ్రామా శివారులోని తనకు వ్యవసాయ భూమి ఉండడం వల్ల ప్రతి రెండునెలలకోసారి గ్రామానికి వ్యవసాయ పనుల నిమిత్తం వస్తుపోతూ ఉంటారని,గత రెండు నెలల క్రితం గ్రామానికి వచ్చాడని, రోజు ఫోన్ లో మాట్లాడేవాడని,గత ఐదు రోజుల నుండి ఫోన్ చేయకవపోవడం మేము చేస్తే కూడా ఫోన్ కలవలేకపోవడంతో గ్రామానికి వచ్చి చూసేసరికి గ్రామశివారులో అంగోజిపల్లి కుంటలో తండ్రి సాయిలు శవం ఉందని గ్రామస్తులు సమాచారం అందించడంతో వెళ్లి చూడగా అట్టి కుంటలో తన తండ్రి శవం ఉందని,చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయాడని తన కుమారుడు కొంపల్లి దుర్గా ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కుమారుడు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# గజ్య నాయక్ తండాలో ఉద్రిక్తత



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 14. (ప్రజాజ్యోతి)**
మాచారెడ్డి మండలం గజ్య నాయక్ తండ చౌరస్తాలో సోమవారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. స్థానికంగా బట్టల వ్యాపారం చేసే దుకాణంలో చంద్రు నాయక్ తండ వాసి మధు మద్యం మత్తులో దుకాణంలోకి వెళ్లి తనకు బట్టలు చూపించాలని యజమాని కుమారుడితో అసభ్యకరంగా మాట్లాడటంతో గొడవ జరిగింది. ఇరు షాపుల వారు జోక్యం చేసుకొని గొడవను సద్దుమణిగించినా, మద్యం మత్తులో ఉన్న మధు తన లారీ తీసుకొని బట్టల షాపును ధ్వంసం చేయడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న మాచారెడ్డి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఎంత వారించినా అతడు వినకపోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వెంటనే ఎస్సై అనిల్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్ మధును అదుపులోకి తీసుకోవడంతో పెద్ద పెను ప్రమాదం తప్పింది. పోలీసులు సకాలంలో జోక్యంతో గ్రామంలో శాంతి భద్రతలు పునరుద్ధరించబడ్డాయని గ్రామస్తులు తెలిపారు.

# మతిస్థిమితం లేక వ్యక్తి మృతి



**కామారెడ్డి రూరల్ జనవరి 14 ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలోఈ ఫోటోలోని వ్యక్తి గత నాలుగైదు రోజులుగా ఉగ్రవాయి గ్రామ శివారులో సంచరించి నాడు, దాంతో ఆ గ్రామస్తులు అతని ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేయించినారు, చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం ఈ గుర్తు తెలియని వ్యక్తి మరణించినాడు. ఈ వ్యక్తి యొక్క వయసు అందగా 35 నుంచి 40 సంవత్సరాల వరకు ఉంటుంది. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తు పడితే దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో సంప్రదించగలరు. ఈ వ్యక్తి మతిస్థిమితం లేకుండా సంచరించేవాడని తెలిసింది.

# ఆర్ పి ఎల్ రామారెడ్డి క్రికెట్ మ్యాచ్ ముగింపు వేడుకలు







**రామారెడ్డి జనవరి 14 (ప్రజాజ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఆర్పిఎల్ క్రికెట్ మ్యాచ్ స్థానిక జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ పాఠశాల ఆవరణ లో గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్నారు..ఈ మ్యాచ్ రామారెడ్డి ప్రీమియర్ లీగ్య సెషన్ - 6, 2026 సీనియర్ మ్యాచ్ బుధవారం రంగు రానా టైగర్స్, వర్సెస్ డిష్ రవి రేంజర్స్ మధ్య ప్రారంభించడం జరిగింది. యువత క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పొందుతారని ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్క యువకుడు,ఆటల పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ముఖ్యంగా నిర్వహించే ఆర్పిఎల్ సీనియర్స్ క్రికెట్ మ్యాచ్ లో డిష్ రవి విన్నర్ రేంజర్స్,విన్నర్ మ్యాచ్ టీం రంగు రానా టైగర్ టీంలు విజేతలుగా నిలిచాయి.ఈ యొక్క మ్యాచ్ కు ఫ్రించెస్ లు,టీం లీడర్లు, అదేవిధంగా గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్,హనుమయల నవీన్, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పశుపతి, రంగు రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్,నామాల రవి, పిప్పరి గణేష్ , ఫెర్టిలైజర్ నాగరాజు,లగల మైపాల్,చక్కపురం గణేష్,అల్లం మధు, మిల్కా, దేవిదాస్,మెడికల్ శ్రీనివాస్, సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు 5:30 బ్యాచ్ నిర్వాహకుడు ఆర్పిఎల్ ప్రీమియర్ లీగ్య 2026 సీజన్-6 యాంకరింగ్ గురజాకుంట స్వామి, బిట్ల అవినాష్, తో పాటు క్రీడాకారులు, యువకులు, ప్రజలు ఉల్లాసంగా ఉత్సాహంగా ముగింపు వేడుకలలో భాగంగా డ్యాన్స్ కళాకారులతో ప్రజలను ఆకట్టుకునే విధంగా సంతోషంలో డ్యాన్స్ కార్యక్రమాలను నిర్వహించారు.గత నాలుగు రోజులుగా జరుగుతున్న కార్యక్రమాలను వీక్షించడానికి అందుబాటులో లేని వారి సౌకర్యార్థం ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, యూట్యూబ్ లాంటి వాటి ద్వారా లైవ్ టెలికాస్ట్ నిరంతరం లైవ్ నిర్వహించారు.

క్రికెట్ ఫ్రాచెస్ టీం లీడర్స్, యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఈ యొక్క క్రికెట్ మ్యాచ్ ని ఇంత ఘనంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా ప్రశాంతంగా ఉల్లాసంగా ఉత్సాహంగా యువకులు ఆనందోత్సాహాలతో సంతోషంగా ఆర్పిఎల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఇస్రోజీవాడి గ్రామ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్



**కామారెడ్డి రూరల్ జనవరి 14 ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు రైతుల పండుగ ప్రసిద్ధిగాంచిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సంతోషాలు సుఖసంతోషాలను తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ సంక్రాత్రి పండుగను మన సాంప్రదాయాలను గుర్తు చేస్తూ గ్రామీణ జీవన విధానానికి ప్రత్యేకత నిలుస్తుంది అన్నారు రైతులు పండించిన పంటలతో ఇళ్లన్నీ నిండిపోవాలని గ్రామ ప్రజలందరూ శాంతియుతంగా ఆనందంగా ఉండాలని ఆయన కోరారు గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రజలు సహకారంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని రాబోయే రోజుల్లో ఇస్రోజీవాడి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని సర్పంచ్ తెలిపారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు యువకులు మహిళలు పెద్దలు రైతులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని గ్రామ సర్పంచ్ కోరారు

# ఎల్లారెడ్డి అభివృద్ధిని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవడమే లక్ష్యం

## మున్సిపాలిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్



**ఎల్లారెడ్డి, జనవరి -14 (ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శంకుస్థాపన చేశారు. రూ.4 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు,రూ.5 కోట్లతో 5వ వార్డులో షాపింగ్ కాంప్లెక్స్ పనులకు రూ.3 కోట్లతో పెద్ద చెరువు ( మినీ ట్యాంక్ బండ్ )వద్ద మల్టీ జనరేషన్ పార్క్ పనులకు శంకుస్థాపనఅలాగే రూ.10 కోట్లతో సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ కార్యాలయ మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత ప్రభుత్వాలు చేయలేని అనేక అభివృద్ధి పనులను తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్నామని తెలిపారు.తన నాయకత్వంలో కొత్త బస్ స్టాండ్, సెంట్రల్ లైటింగ్, నూతన రోడ్లు, డ్రైనేజీలు,పెద్ద చెరువు సుందరీకరణ, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వెల్లడించారు.ప్రజలకు అందుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు.అభివృద్ధే తమ జవాబు, ప్రజలే తమ బలం అని స్పష్టం చేశారు.ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు తాము ఎప్పటికీ కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, మాజీ చైర్మన్లు సత్యనారాయణ, పద్మశ్రీకాంత్, కాలభైరవ ఆలయ చైర్మన్ చింతల శంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో అకస్మాత్తుగా వర్షం

**ఊహించని వాతావరణ మార్పు.**



**పెద్ద కొడప్గల్, జనవరి 14, (ప్రజా జ్యోతి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో అకస్మాత్తుగా కురిసిన వర్షం స్థానిక ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా ఈ కాలంలో చల్లని వాతావరణమే ఉండగా, ఒక్కసారిగా మేఘాలు కమ్ముకొని వర్షం పడటంతో ప్రజలు విస్మయానికి లోనయ్యారు.సాయంత్రం సమయంలో ఆకాశం మేఘావృతమై గాలులు వీచిన అనంతరం మోస్తరు వర్షం కురిసింది. చలికాలంలో ఊహించని విధంగా కురిసిన ఈ వర్షం వాతావరణాన్ని మరింత చల్లగా మార్చిందని ప్రజలు తెలిపారు. అయితే వర్షం కొద్దిసేపట్లోనే ఆగిపోవడంతో పెద్దగా నష్టం ఏమీ జరగలేదని స్థానికులు పేర్కొన్నారు. వాతావరణంలో ఇటువంటి ఆకస్మిక మార్పులు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.

# పాల్వంచ మండలంలో వీధి కుక్కల హత్యలు

## - బయటకు ఎలా తెలిసిందని ఆ సర్పంచ్లు ఆరా

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 14, ప్రజాజ్యోతి**
వీధి కుక్కల హత్యలపై జిల్లా వ్యాప్తంగా కల కలకలం సర్పంచుల్లో ఆందోళన పాల్వంచ మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 600 వీధి కుక్కలకు ఇంజక్షన్లు, విష గుళికలు ఇచ్చి చంపి పూడ్చివేశారన్న ఆరోపణలపై ఆ సర్పంచులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ నెల 12న కరీంనగర్ జిల్లా మల్కాపూర్కు చెందిన జంతు ప్రేమికుడు ఏదులపురం గౌతమ్తో పాటు పలువురు ఎన్జీవోలు మాచారెడ్డి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

జంతు ప్రేమికుల ఫిర్యాదు మేరకు పోలీసులు జేసీబీ సహాయంతో పూడ్చివేసిన కుక్కల మృతదేహాలను వెలికితీశారు. వెటర్నరీ వైద్యులతో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఆ సర్పంచులపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ ఘటన జిల్లాలో సంచలనం సృష్టించింది. గత నెల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో వీధి కుక్కలు, కోతుల సమస్యను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన సర్పంచులు, వాటి అమలులో భాగంగా ఈ చర్యలకు పాల్పడ్డారని జంతు ప్రేమికులు ఆరోపిస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం, భద్రత కోసం చేసిన పని ఇప్పుడు సర్పంచుల మెడకు చుట్టుకుందన్న వాదన కూడా వినిపిస్తోంది.

ఆ సర్పంచులపై కేసులు నమోదుకావడంతో జిల్లాలోని మిగతా గ్రామాల సర్పంచుల్లోనూ ఆందోళన నెలకొంది. జంతు ప్రేమికులు మరిన్ని గ్రామాల్లో ఫిర్యాదులు చేస్తే పరిస్థితి ఏంటన్న చర్చ సాగుతోంది. మరోవైపు పోలీసులు ఆయా గ్రామాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. గ్రామస్తులు సర్పంచులకు వ్యతిరేకంగా సాక్ష్యాలు ఇస్తారా అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. ఈ కేసులు ఎటువైపు దారి తీస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.





## గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**ఎల్లారెడ్డి, జనవరి- 14 (ప్రజా జ్యోతి )**
సంక్రాంతి సందర్భంగా గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మండలంలోని మాత్తమల్ గ్రామంలో ముగ్గుల పోటీలు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎల్లారెడ్డి గ్రోమోర్ సంస్థ బ్రాంచ్ మేనేజర్ ప్రేమ్ దాస్ నాయక్ అన్నారు. ముగ్గుల పోటీలను సర్పంచ్ విజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. సర్పంచ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ తరచూ ముగ్గులు వేసే మహిళల్లో సృజనాత్మక శక్తి పెరుగుతుందన్నారు. గ్రోమోర్ సంస్థ మాత్తమల్ గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి గ్రోమోర్ సంస్థ బ్రాంచ్ మేనేజర్ ప్రేమ్ దాస్ నాయక్, గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రూ.2 కోట్లతో వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**ఎల్లారెడ్డి, జనవరి- 14(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో రూ.2 కోట్ల నిధులతో చేపట్టనున్న వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ శంకుస్థాపన చేశారు.ఈ నిధులతో వ్యవసాయ మార్కెట్‌లో నూతన భవనం నిర్మాణం, మరుగుదొడ్ల ఏర్పాటు, ప్రహరీ గోడ మరమ్మతులు, అలాగే వాణిజ్య సముదాయం నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ...సంక్రాంతిపర్వదినాన్ని పురస్కరించుకుని రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ విడుదల చేసినట్లు వెల్లడించారు. ఇది రైతులకు పెద్ద ఊరటగా నిలుస్తుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వాలు చేయలేని అనేక అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేగంగా అమలు చేస్తున్నామని తెలిపారు. తన నాయకత్వంలో కొత్త బస్ స్టాండ్, సెంట్రల్ లైటింగ్, నూతన రోడ్లు, డ్రైనేజీలు, పెద్ద చెరువు సుందరీకరణ, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వివరించారు.ప్రజలకు అందుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. అభివృద్ధే తమ జవాబు, ప్రజలే తమ బలమని స్పష్టం చేశారు.ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు తాము ఎప్పటికీ కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, ఆర్డీఓ పార్థసింహరెడ్డి, వైస్ చైర్మన్ జొన్నల రాజు, కాలభైరవ ఆలయ కమిటీ చైర్మన్ చింతల శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రాంరెడ్డి, కురుమ సాయిబాబా, నాగం గోపికృష్ణ, ప్రశాంత్ గౌడ్, గయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మ దేవి ఆశీస్సులతో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలి

ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు



**గాంధారి జనవరి 14 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని శ్రీ శ్రీ లక్ష్మమ్మ దేవి ఆలయంలో 26వ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో సంప్రదాయాలు, దేవాలయ ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. లక్ష్మమ్మ దేవి ఆశీస్సులతో గాంధారి మండలం సహా నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, తండాల అభివృద్ధిపై తన ప్రత్యేక దృష్టి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అమ్మవారి వార్షికోత్సవంలో నాయకుల సందడి





**గాంధారి, జనవరి 14 (ప్రజాజ్యోతి)**

బోగి సంక్రాంతి సందర్భంగా గాంధారి మండలంలోని చద్మల్ తండాలో బుధవారం కొలువైన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మమ్మ దేవి (భవానీ మాత) ఆలయంలో 26వ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు.ఈ వేడుకల్లో గాంధారి స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక -- సంజీవ్ యాదవ్, మాజీ జడ్పీటీసీ శంకర్ నాయక్, సోసైటీ మాజీ చైర్మన్ పెద్దభూరి సాయికుమార్, చద్మల్ తండా సర్పంచ్ దేవిసింగ్, తిప్పరం సర్పంచ్ మధుపటేల్, గొల్లాడి సర్పంచ్ సవిత -- గణేష్ నాయక్, నేరల్ తండా ఉపసర్పంచ్ రాథోడ్ నెహ్రూ, స్థానిక ఉపసర్పంచ్ ప్రవీణ్ ప్రత్యేకంగా హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.అలాగే ఏబిఎస్ఎస్ మండల అధ్యక్షులు బొట్టు మోతిరాం, గాంధారి వీడీసీ అధ్యక్షులు ఏళ్ళు స్వామి, మాజీ ఉపసర్పంచ్‌లు బస్సి నర్సింగ్, సెక్రటరీ ప్రేమ్, జంగం సంతోష్, ఇంద్రజిత్, సొమ్ము, సురేష్, సంతోష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు శోభా చేకూర్చారు.బోగి పండుగ వాతావరణంలో ఆలయ పరిసరాలు భక్తి నినాదాలతో మార్మోగగా, గ్రామస్తులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చివరగా అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పాల్గొన్న ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.

# మాచాపూర్ కబడ్డీ టోర్నమెంట్లో జప్తి జానకంపల్లికి ద్వితీయ బహుమతి

**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),జనవరి 14(ప్రజాజ్యోతి):**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎల్లారెడ్డి మండలం మాచాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన,పాలకవర్గ ఆధ్వర్యంలో, గ్రామ యువత సహకారంతో నిర్వహించిన ఎల్లారెడ్డి నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు బుధవారంతో దిగ్విజయంగా ముగిశాయి.ఈ పోటీల్లో మొత్తం 24 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ లింగంపేట్ మండలం పర్మల్ల తండా,నాగిరెడ్డిపేట్ మండలంలో జప్తి జానకంపల్లి జట్టులు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన తుదిపోరులో లింగంపేట్ మండలం పర్మల్ల తాండా జట్టు ప్రథమ విజేతగా నిలిచింది.విజేత జట్టుకు రూ.15,555/- నగదు బహుమతిని గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ అందజేశారు.రెండో స్థానాన్ని నాగిరెడ్డిపేట మండలం జప్తి జానకంపల్లి గ్రామ జట్టు దక్కించుకోగా, వారికి రూ.8,888/- నగదు బహుమతిని గ్రామ ఉపసర్పంచ్ గంగమ్మ ప్రదానం చేశారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నోముల ప్రవీణ్ కుమార్, ఎల్లారెడ్డి మండలం మైనార్టీ ఉపాధ్యక్షులు ఎం.డి. యాసిన్, గ్రామ సెక్రెటరీ కృష్ణమూర్తి, ఆర్గనైజర్ టీం సభ్యులు కృపానందం, నర్సింలు, యాదగిరి, అనీఫ్ పాషా, చింటూతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.



# చద్మల్ తండాలో లక్ష్మమ్మ దేవి జాతర..

బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి హాజరు





**గాంధారి, జనవరి 14 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని చద్మల్ తండాలో శ్రీ లక్ష్మమ్మ దేవి 26వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతరను ఘనంగా నిర్వహించారు. తండా ప్రజల ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర నాయకులు డా. పైడి ఎల్లారెడ్డి జాతరకు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా డా. పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ.. లక్ష్మమ్మ దేవి జాతర సందర్భంగా తండాకు తరలివచ్చిన భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఏ తండాలోనైనా, ఏ గ్రామంలోనైనా ప్రజలకు ఏ అపద వచ్చినా ముందుగా స్పందించేది తానేనని వెల్లడించారు. ప్రజలు తనను రాజకీయ నాయకుడిగా కాకుండా ఒక కుటుంబ సభ్యుడిగా భావించాలని కోరారు.అనంతరం పలువురు స్పోర్ట్స్ యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల బీజేపీ అధ్యక్షుడు మధుసూదన్, మాజీ మండల అధ్యక్షులు సాయిబాబా, చద్మల్ బూత్ అధ్యక్షులు రమేష్, నాగిరెడ్డిపేట్ మాజీ ఎంపీపీ రాజదాస్, బెజుగం చెరువు తండా సర్పంచ్ భాస్కర్‌తో పాటు పలువురు గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు పాల్గొని కార్యక్రమానికి శోభ చేకూర్చారు.లక్ష్మమ్మ దేవి జాతర సందర్భంగా తండాలో భక్తి వాతావరణం నెలకొనగా, రాజకీయ నాయకుల హాజరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# చద్మాల్ తాండలో ఘనంగా లక్ష్మమ్మ దేవి 26వ వార్షికోత్సవం

## పాల్గొన్న మాజీ జెడ్పిటిసి తానాజీరావు





**గాంధారి, జనవరి 14 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని చద్మాల్ తాండలో శ్రీ లక్ష్మమ్మ దేవి 26వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ శ్రీ లక్ష్మమ్మ దేవి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.లాభన సమాజ్ సంప్రదాయానికి అనుగుణంగా మహిళలు, యువకులు సాంప్రదాయ నృత్యాలు చేయగా, ఆలయ ప్రాంగణం భక్తి భావంతో కళకళలాడింది. చిన్నారులు నుండి వృద్ధుల వరకు పెద్ద సంఖ్యలో ప్రజలు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటీసీ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి సంస్కృతి, సంప్రదాయాలే పునాది అని పేర్కొన్నారు. లాభన సమాజ్ ఐక్యతను చాటుతూ ఇలాంటి పండుగలు ఘనంగా జరుపుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. లక్ష్మమ్మ దేవి ఆశీస్సులతో గ్రామం సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అమర్ సింగ్ నాయక్, పెంటయ్య నాయక్, ప్రేమ్ సింగ్ నాయక్, లాభన సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్, సర్పంచ్ దేవిసింగ్ నాయక్ పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచ్‌లు మురారి, బంతిలాల్, ధర్బార్, మాజీ ఎంపీటీసీ జగదీష్, పత్తి శ్రీను, ఉపసర్పంచ్‌లు ప్రవీణ్, నెహ్రూ, మాజీ వైస్ సర్పంచ్‌లు రెడ్డి రాజులు, మాజీ ఉపసర్పంచ్ కొమ్ముల రమేష్, నర్సింగ్, మాజీ డైరెక్టర్ డోళ్ల సాయిలు, నాయకులు ఇంద్రజీత్, ప్రకాష్, రవి, సుభాష్ తదితరులు హాజరయ్యారు.

# రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు పోతంగల్ కలాన్ విద్యార్థుల ఎంపిక



**గాంధారి, జనవరి 14 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నెట్‌బాల్ క్రీడలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తిర్మన్‌పల్లిఅబశ్రీశ్రీలో ఇటీవల నిర్వహించిన అండర్--14 బాలబాలికల నెట్‌బాల్ సెలెక్షన్స్‌లో పాఠశాల విద్యార్థులు బస్సి మదన్ సింగ్, బస్సి రేఖ ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లో జనవరి 16 నుంచి 18 వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొననున్నారని చెప్పారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆనందం వ్యక్తం చేసింది.రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాలకే గర్వకారణమని పేర్కొంటూ గ్రామ సర్పంచ్ అనుశ్రీ బాలరాజు, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, గ్రామస్తులు, యువకులు విద్యార్థులను ఘనంగా అభినందించారు.

# బిచ్కుందలో నిలిచిపోయిన అభివృద్ధిపై ముగ్గులతో వినూత్న నిరసన

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే





**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జనవరి 14**

బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలో నిలిచిపోయిన అభివృద్ధి పనులకు నిరసనగా జుక్కల్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే వినూత్నంగా ముగ్గులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బిచ్కుంద పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారి అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు.రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు రోడ్డు పనులు పూర్తి కాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రజల దృష్టిని ఆకర్షించేలా పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారిపై ముగ్గులతో నిరసన తెలుపుతూ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు.ఈ సందర్భంగా హన్మంత్ షిండే మాట్లాడుతూ,"బిచ్కుంద మెయిన్ రోడ్ పట్టణానికి హృదయం లాంటిది. అలాంటి రహదారి పనులను మధ్యలో నిలిపివేసి రెండేళ్లు గడిచినా పూర్తి చేయకపోవడం ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. జుక్కల్ నియోజకవర్గంలో అభివృద్ధి అన్న మాటే కాంగ్రెస్ ఎమ్మెల్యేకు తెలియదా అనే అనుమానం కలుగుతోంది" అని తీవ్ర విమర్శలు చేశారు.అభివృద్ధి పనులు పూర్తి చేయకుండా ప్రజల సహనాన్ని పరీక్షిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఇక సహించబోమని హెచ్చరించిన ఆయన, తక్షణమే బిచ్కుంద మెయిన్ రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి మరింత ఉధృతమైన ఉద్యమాలకు సిద్ధమని స్పష్టం చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యానికి వ్యతిరేకంగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

# నాగిరెడ్డిపేట్ గ్రామంలో ముగ్గుల పోటీలు



**నాగిరెడ్డిపేట్,జనవరి14(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామంలోని 10వ వార్డులో వార్డు సభ్యుడు బలరాం ఆధ్వర్యంలో బుధవారం ముగ్గులు పోటీలు నిర్వహించారు.ఈ ముగ్గులో పోటీల్లో వార్డుకు చెందిన 25 మంది పోటీల్లో పాల్గొన్నారు.విజేతలకు వార్డు సభ్యుడు బలరాం నగదు బహుమతులు అందజేశారు.మొదటి బహుమతిగా పావని టీంకి రూ.1500/-,రెండవ బహుమతిగా దివ్య టీంకి రూ.1000/-,మూడవ బహుమతిగా సృజన టీం రూ.750 లు చొప్పున అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి టిఫిన్ బాక్సులను బహుమతులుగా అందజేశారు.

# మాల్తుమ్మెదలో బారది గోపాల్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**నాగిరెడ్డిపేట్,జనవరి14(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో బారది గోపాల్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను బుధవారం ఆయన కుమారుడు నరేందర్ రెడ్డి తోపాటు,మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామా సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ కేవలం గ్రామానికి సంబందించిన క్రీడాకారులకు మాత్రమే నిర్వహించిమని,ఈ క్రీడాపోటీల్లో 10 టీంలు పాల్గొంటున్నాయని నరేందర్ రెడ్డి తెలిపారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు కప్ లను బహుమతులాగా అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విఠల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాంచంద్రరెడ్డి, గ్రామా సర్పంచ్ పుప్పాల సాయిలు,ఉపసర్పంచ్ శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# అంగ రంగా వైభవంగా శ్రీ గోదాదేవి రంగనాథుల స్వామి కళ్యాణ మహోత్సవం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 14**

బీబీపేట మండల కేంద్రంలో గల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం లో శ్రీ గోదాదేవి రంగనాథుల స్వామి వారికి కటకం శ్యాంసుందర్, మనోజ్ పాండే చేతుల మీదుగా అంగ రంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం చేయడం జరిగింది. కళ్యాణ మహోత్సవం అనంతరం శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారికి మహిళలు మంగళ హారతులు ఇచ్చి ఒడిబియ్యం వేయడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ చేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ ఏదుళ్ళ సాత్విక సాయి లకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు బాగాగౌడ్, ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కార్యదర్శి ఎంబరి స్వామి, కోశాధికారి దోమల మహంకాళి, సలహాదారులు దేవునిపల్లి నరసయ్య, ముచ్చన పల్లి పోచయ్య, గ్రామ సర్పంచ్ ఎదుల్ల సాత్విక సాయి మరియు వివిధ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం



**పెద్ద కొడప్ గల్, జనవరి 14 (ప్రజా జ్యోతి)**
పెద్ద కొడప్ గల్ మండల కేంద్రంలోని యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, బస్వరాజ్ దేశాయ్, ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, క్రీడలు యువత శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని కూడా పెంపొందిస్తాయని, గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో ముందుకు సాగుతారని క్రీడల వల్ల శారీరత్వంతో పాటు ఐక్యత, నాయకత్వ, లక్షణాలు పెంపొందుతాయని చదువుని మరియు క్రీడలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో గ్రామంలోని జట్లు మాత్రమే పాల్గొంటుండగా, ప్రారంభ మ్యాచ్‌ను ఉత్సాహంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రణయ్ రెడ్డి, చింతకింది శ్రీనివాస్, ఫెరోజ్, ఫిర్దోస్, యువజన నాయకులు, గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మొత్తంగా ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం గ్రామంలో పండుగ వాతావరణాన్ని తలపించగా, యువతలో క్రీడా చైతన్యాన్ని మరింత పెంచింది.

# చైనా మాంజా విక్రయదారులపై హత్యాయత్నం కేసు నమోదు

**నిజామాబాద్ రూరల్: జనవరి, 14 (ప్రజా జ్యోతి)**
ఆర్మూర్‌లో 19 బండిళ్ల చైనా మాంజా స్వాధీనం
ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తులపై ఆర్మూర్ టౌన్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ విషయం ఆర్మూర్ టౌన్ ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ గౌడ్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. వివరాల ప్రకారం.. నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం ఆర్మూర్ పట్టణంలోని సాయి కృష్ణ షాపును పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆ షాపులో 19 చైనా మాంజా బండిళ్లు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే వాటిని జప్తు చేసి, షాపు యజమాని నారాయణ, రవిలను అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో వారు నిజామాబాద్‌లో హోల్‌సేల్‌గా చైనా మాంజా విక్రయిస్తున్న జహీర్ ఖాన్ అనే వ్యక్తి వద్ద నుంచి వాటిని కొనుగోలు చేసి తెచ్చినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో నారాయణ, రవి, జహీర్ ఖాన్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ వెల్లడించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న చైనా మాంజా విలువ సుమారు రూ.18 వేలుగా అంచనా వేశారు. చైనా మాంజా వినియోగం వల్ల ప్రాణహాని జరిగే ప్రమాదం ఉన్నందున, దీనిని విక్రయించినా లేదా నిల్వ ఉంచినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# ధూప్య తాండలో కబడ్డీ పోటీలు ఉత్సాహంగా ముగింపు

## విజేతగా ధూప్య తాండ రన్నర్‌గా చీమన్‌పల్లి



**నిజామాబాద్ రూరల్: జనవరి, 14 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలోని ధూప్య తాండ గ్రామంలో సర్పంచ్ (మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు) మలవత్ రామ్‌చందర్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహాయ సహకారాలతో రెండు రోజులుగా నిర్వహించిన కబడ్డీ పోటీలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈ క్రీడా పోటీలను ధర్పల్లి సీఐ బిక్షపతి, సిరికొండ ఎస్సై రామకృష్ణ ప్రారంభించారు. బుధవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మల్లేష్ యువతతో కలిసి



కబడ్డీ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఫైనల్ పోటీల్లో ధూప్య తాండ జట్టు విజేతగా నిలవగా, చీమన్‌పల్లి జట్టు రన్నర్‌గా నిలిచింది.
విజేతలు, రన్నర్ జట్లకు మండల అధ్యక్షుడు బాకారం రవి, యువ నాయకుడు ఉమాజీ నరేష్ బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు యువతలో ఐక్యత, క్రీడా స్ఫూర్తి పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో హుస్సేన్ నగర్ గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్, పెద్ద పాల్గోట్ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగరావు, ఉప సర్పంచ్ తలకట్ల రామ్ రెడ్డి, రామడుగు సర్పంచ్ బాకారం వరలక్ష్మి సంతోష్, కుడుదుల్ పేట్ సర్పంచ్ గాండ్ల నవతీత సతీష్, కిషన్ కేత్ అధ్యక్షుడు గాదరి నర్సారెడ్డి, సీనియర్ నాయకుడు సల్ల రాజారెడ్డి, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, యువత, కబడ్డీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.

## మురుగు కాలువల శుభ్రం

**– మండలంలోని అన్ని గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థకు మెరుగులు**
**– చురుగ్గా సాగుతున్న మౌలిక సదుపాయాలు**

**భిక్కనూరు, జనవరి14 (ప్రజా జ్యోతి)**
భిక్కనూరు మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో రెండు సంవత్సరాలుగా పేరుకుపోయిన డ్రైనేజీ వ్యవస్థను, నూతన పాలన అధికారులు గ్రామ అభివృద్ధిలో నూతన ఒరవడిని సృష్టిస్తున్నారు. అదేవిధంగా రామేశ్వర్ పల్లి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేయడంతో పాటు, దోమల మందు పిచికారి చేయడం జరిగింది.



# త్రిలింగేశ్వరా ఆలయాన్ని దర్శించుకున్న శివ మాలదారులు



**నాగిరెడ్డిపేట్,జనవరి14(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో ప్రముఖ శైవ క్షేత్రమైన త్రిలింగేశ్వరా ఆలయాన్ని బుధవారం మెదక్ జిల్లాకు చెందిన శివ స్వాములు దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన మాలదారులకు అర్చకులు మంగళహారతి ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందించారు.

# గర్గుల్ గ్రామంలో ముగ్గుల పోటీలు

**కామారెడ్డి రూరల్ జనవరి 14 ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో 15 గురువారం సాయంత్రం నాలుగు గంటలకు హైస్కూల్ గ్రౌండ్లో ముగ్గుల పోటీలు పెట్టడం జరుగుతుంది కావున గర్గులు గ్రామ మహిళలు మరియు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మా యొక్క మనవి సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ హరిత 630 48 64 38 రూప 891 985 43 20 ఈ నెంబర్కు కాల్ చేసి ఈరోజు రాత్రి 10 గంటల వరకు రిజిస్టర్ చేసుకోవాలని మనవిగర్గుల్ గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకవర్గం

# కబ్జాలో ఉన్న స్థలాలకు పట్టా సర్టిఫికెట్ ఇప్పించాలని వినతి



**నాగిరెడ్డిపేట్,జనవరి14(ప్రజాజ్యోతి):**
కిచ్చన్నపేట్ గ్రామంలోని కబ్జాలో ఉన్న స్థలాలకు పట్టా సర్టిఫికెట్ ఇప్పించాలని బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,ఆర్డీవో పార్థంసింహారెడ్డిలకు గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. తాండూర్ ఉమ్మడి గ్రామపంచాయితీ పరిధిలోని 95 సర్వే నెంబర్ లోగత 75 సంవత్సరాలుగా ఈ స్థలాలు మా అధీనంలో ఉన్నాయని, వాటిలో గడ్డి వాములు, పెంటలు వేసుకుంటూ నిరంతరం వినియోగించుకుంటున్నామని,గ్రామంలోని 60మందికి జీవనాధారంగా ఉన్నాయని,ఈ స్థలంలో అక్కంపల్లి పంచాయితీ భవనం నిర్మాణం పేరుతో స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని,గ్రామాపంచాయితీ నిర్మాణానికి వేరే స్థలాలు ఉన్నప్పటికీ మేము కబ్జాలో ఉన్న స్థలాన్ని లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారని ఎన్నో సంవత్సరాలుగా వాడుకుంటున్న స్థలాలకు పట్టా సర్టిఫికెట్ మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.



# కొండాపూర్‌లో వాలీబాల్ లీగ్ సీజన్-2 విజయవంతం

## వాసు బిల్డింగ్ సొల్యూషన్ జట్టు విజేత




**నిజాంబాద్ రూరల్: జనవరి, 14 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో వాలీబాల్ లీగ్ సీజన్--2ను గత మూడు రోజులుగా ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఐపీఎల్ తరహాలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొని క్రీడాభిమానులను అలరించాయి. హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వాసు బిల్డింగ్ సొల్యూషన్ (ఎదీూ) జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. సర్వాయి పాపన్న వారియర్స్ జట్టు రెండో స్థానంలో నిలవగా, శ్రీ స్ట్రైకర్స్ జట్టు మూడో స్థానాన్ని దక్కించుకుంది. టోర్నీ బెస్ట్ క్యాప్టెన్ అవార్డును వి.బి.ఎస్ జట్టు కెప్టెన్ నరేష్ గెలుచుకోగా, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా మహమ్మద్ హర్షద్ ఎంపికయ్యారు. వాలీబాల్ లీగ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిచ్పల్లి ఎస్సై హరీష్, దినేష్ సైంటిస్ట్, విడిచి చైర్మన్ శ్రీనివాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్, ఉప సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, ఆకుల జగన్, గురిజాల సర్వయ్య (లెక్చరర్), బాలయ్య (టీచర్), వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. విజేతలకు, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

# బోధన్‌లో ఆర్ఎఫ్ ఫిట్‌నెస్‌లో వామ్అప్ పోటీలు.



**బోధన్ జనవరి 14 (ప్రజాజ్యోతి)**
బోధన్ పట్టణంలోని ఆర్ఎఫ్ ఫిట్‌నెస్ వ్యాయామశాలలో బుధవారం వామ్అప్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ జిమ్ ఫిట్‌నెస్ బాడీ బిల్డర్, నవ్య కన్స్ట్రక్షన్ ప్రొప్రైటర్ అలపాటి వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు సహవాసాలకు దూరంగా ఉండి, చెడు మార్గాల్లోకి వెళ్లకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు. నిత్య వ్యాయామం చేయడం వల్ల శరీరం దృఢంగా ఉండటంతో పాటు మేదస్సు తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు రూ.2,000 నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి యువత పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు గృహజ్యోతి పథకం పత్రాల పంపిణీ.






**బోధన్ జనవరి 14 (ప్రజాజ్యోతి)**
నవీపేట్ మండలంలోని రాంపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. ఈ పథకంలో భాగంగా గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల కమలాకర్ చేతులమీదుగా 136 మంది లబ్ధిదారులకు గృహజ్యోతి పథకానికి సంబంధించిన పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్రోళ్ల కమలాకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు, వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా గృహజ్యోతి పథకాన్ని అమలు చేస్తూ నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. లబ్ధిదారులు వినియోగించిన విద్యుత్ బిల్లులను ప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థలకు చెల్లిస్తోందని వివరించారు. విద్యుత్ బిల్లుల భారం లేకపోవడంతో ప్రజలు ఆ డబ్బును పిల్లల చదువు, ఆరోగ్యం మరియు కుటుంబ అవసరాలకు వినియోగించుకోగలుగుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 52,82,498 కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా లబ్ధి పొందుతున్నాయని, ఈ పథకం ప్రారంభం నుంచి ఇప్పటివరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు రూ.3,593 కోట్లను ప్రభుత్వం పూర్తిగా భరించి విద్యుత్ సంస్థలకు నేరుగా చెల్లించిందని తెలిపారు. ఇది ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుత్తికొండ సురేష్, లైన్మెన్ లక్ష్మణ్, గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జైతపూర్‌లో ఘనంగా బోగి వేడుకలు.



**బోధన్ జనవరి 14 (ప్రజాజ్యోతి)**
ఎడపల్లి మండలంలోని జైతపూర్ గ్రామంలో సంక్రాంతి వేడుకల్లో భాగంగా బుధవారం బోగి పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బోగి పండుగను పురస్కరించుకుని ఉదయం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోగి మంటల కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది.
బోగి మంటల కోసం అప్పటికే తయారుచేసిన లక్ష పిడకల దండను గ్రామస్తులు బోగి మంటల్లో వేసి సంప్రదాయబద్ధంగా వేడుకలు జరుపుకున్నారు. సంప్రదాయాలు, గ్రామీణ సంస్కృతిని పరిరక్షించడంలో ఇలాంటి వేడుకలు ఎంతో ముఖ్యమని గ్రామ పెద్దలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామమంతా పండుగ వాతావరణంతో కళకళలాడగా, పెద్దలు, యువత, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.



# ఎల్లారెడ్డిపల్లిలో పారిశుద్ధ్య పనులు ప్రారంభం

**రాజంపేట జనవరి 14 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండల పరిధిలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. గత రెండు సంవత్సరాలుగా పేరుకుపోయిన మురికి కాలువలను జేసీబీ సాయంతో శుభ్రం చేశారు. మురికినీరు తొలగించడంతో పాటు చెత్తాచెదారాన్ని తొలగించి కాలువలను పరిశుభ్రం చేశారు. గ్రామంలోని వివిధ వార్డుల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోదావరి నరేందర్ గౌడ్, ఉపసర్పంచ్ చిన్న నరసయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్

## సర్పంచ్ దోకి లచ్చయ్య

**రామారెడ్డి జనవరి 14 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండలం ఈసన్న పల్లి గ్రామంలో బుధవారం సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ గ్రామ సర్పంచ్ దోకి లచ్చయ్య, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, గొల్ల సంజు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్ కు సహకరించిన అంబేద్కర్ ఫ్రెండ్స్ యూత్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క పోటీలో విసనపల్లి క్రీడా జట్టు విజేతగా నిలవడం జరిగింది. వారికి మేమంటోలు, విజేత పతకము, బహుమతులను గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా అందజేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లచ్చయ్య, ఉప సర్పంచ్ రమేష్, పాలకవర్గ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

